https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12
బుధవారం సెప్టెంబర్ 27-2023
https://vijayamdaily.com

# నేటి నుంచి వినాయక నిమజ్జనం



- రెండు రోజుల పాటు జరగనున్న నిమజ్జన ప్రక్రియ
- భారీగా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు
- ఖమ్మం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నవరాత్రుల పాటు అత్యంత వైభవంగా, అంగరంగవైభవంగా పూజలందుకున్న గణనాథులకు భక్తులు బైబై చెప్పే సమయం రానే వచ్చింది.. భక్తులందరు భక్తిశ్రద్ధలతో 9 రోజుల పాటు పూజలు చేసిన గణనాథులను బుధవారం నిమజ్జనం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏడాది ఒక్క రోజు నిమజ్జనం కార్యక్రమం ఉండగా, ఈ ఏడాది మాత్రం రెండు రోజుల పాటు నిమజ్జనం జరిగే అవకాశం ఉంది.కొందరు నవరాత్రుల పాటు పూజలు చేసిన భక్తులు 10 రోజు నిమజ్జనం చేసే అవకాశం ఉండగా, మరికొందరు వినాయకుడ్ని ప్రతిష్ట చేసిన రోజు నుంచి 10 రోజులు పూర్తి చేసుకుని 11 వ రోజు నిమజ్జనం చేయనున్నారు.

6లో..

# ఖమ్మాన్ని వదిలి పెట్టేది లేదు..



- అభివృద్ధిని కూడా చివరిదాకా తీసుకపోతాం.
- ఖమ్మం అభివృద్ధిలో ఐకానిక్
- ఖమ్మం నగరంలో ఇంకా మట్టి రోడ్డు అనేది కనపడదు
- ఖమ్మంని ఒక మిలియన్ సిటీగా తయారు చేయాలి
- మళ్లీ మన బీఆర్ఎస్ ప్రభుత్వంమే వస్తాది
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం పూర్తి స్థాయిలో అభివృద్ధి అయ్యే వరకు ఖమ్మాన్ని అసలు వదిలేది లేదని, ఖమ్మం అభివృద్ధిని కూడా చివరిదాకా తీసుకపోతామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఏదో ఒక నెలలో వస్తారు

6లో..

# ఖమ్మంలో అన్ని సీట్లు గెలుస్తాం..!

- అంతా సమైక్యంగా అన్నదమ్ముల్లా పని చేయాలి
- నేతలకు మంత్రి పువ్వాడ, ఎంపీ నామ ఆదేశం
- ఖమ్మంలోని నామ స్వగృహంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుతో కలసి వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, పార్టీ అభ్యర్థి మదన్ లాల్‌తో భేటీ ఎన్నికలపై ప్రత్యేక సమాలోచనలు

2లో..

ఖమ్మం, సెప్టెంబర్ 26(విజయంన్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను కచ్చితంగా గెలుస్తామని, మా గెలుపును ఎవరు ఆపలేరని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి

# అందరికీ సొంత ఇల్లు ఉండాలనేదే కేసీఆర్ ధ్యేయం



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అందరికీ సొంత ఇల్లు ఉండాలనేదే ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ధ్యేయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.అందులో భాగంగానే గృహాల క్రమబద్దీకరణ,డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, గృహలక్ష్మీ పథకానికి రూపకల్పన చేశారన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి రవిచంద్ర 58,59 జీవోల ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలు, గృహలక్ష్మీ పథకం ప్రొసీడింగ్స్ అందజేశారు.ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సోమవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మహిళలకు కేసీఆర్ ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యత లభిస్తున్నదని, వారిని దృష్టిలో పెట్టుకునే పలు సంక్షేమం,సముద్ధరణను పెట్టుకునే పలు పథకాలు, కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని వివరించారు. గృహలక్ష్మీ మరో మంచి పథకమని, సొంత స్థలం కలిగిన కుటుంబాలకు మహిళల పేరిట 3లక్షల రూపాయలు ఉచితంగా అందిస్తున్నామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ప్రభుత్వాసుపత్రుల్లో కేసీఆర్ కిట్ తో పాటుగా మెరుగైన వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయని వివరించారు.కార్యక్రమంలో నగర మేయర్ నీరజ, స్థంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



### ఎంపీ రవిచంద్ర ఖమ్మంలో పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం నగరంలో సోమవారం ఉదయం పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.బొమ్మనా సెంటర్ లో స్థానిక వ్యాపారులు ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించడానికి విచ్చేసిన సందర్భంగా టపాకాయలు కాల్చుతూ, పూలు జల్లుతూ ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు.అక్కడ ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తన చేతులతో స్వయంగా వడ్డించారు.ఆ పక్కనే ఉన్న తన చిరకాల అభిమాని సుంకర చిరంజీవికి చెందిన శ్రీనివాస బ్యాంగిల్ స్టోరును ఆయన దర్శించారు.అటుతర్వాత బ్రాహ్మణ బజారు శివాలయం వద్ద నెలకొల్పిన బొజ్జ గణపయ్య విగ్రహాన్ని దర్శించుకుని తన కుటుంబ గోత్రనామంతో ప్రత్యేక పూజలు జరిపించి,హోమ గుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం భారీ వర్షం కురుస్తుండగా కూడా ఎంపీ వద్దిరాజు టేకులపల్లిలో రెండు,బల్లేపల్లి,పాండురంగాపురం వినాయక నగర్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి కొబ్బరికాయలు కొట్టారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

## కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన గిరిజన సంఘాల నేతలు...

(ఖమ్మం-విజయంన్యూస్)



జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనుల సంక్షేమం అభివృద్ధి విద్య, వైద్యం, మరియు ఉపాధి సౌకర్యాలు, కల్పనకు గిరిజన తండాలు, గిరిజన గుడాల సమగ్ర అభివృద్ధి కొరకు జిల్లా కేంద్రంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ వి.పీ గౌతమ్‌ని కలిసి వినతిపత్రం అందించారు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ లు మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతంతో పాటు ఏజెన్సీ మండలాలు జిల్లాలో ఉన్నాయని అత్యధికంగా గిరిజనులకు ఐటీడీఏ లేకపోవడంతో ఎలాంటి సంక్షేమ ఫలాలు అందటం లేదని తెలిపారు. ఉన్న భద్రాచలం ఐటిడిఏ ద్వారా ఖమ్మం జిల్లా గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఐటిడిఏ ఏర్పాటు సంబంధించిన అంశాలు చర్చించి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు, కలెక్టర్ స్పందిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఐటిడిఏ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఐటిడిఏ పర్యవేక్షణలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు సమస్యలు పరిష్కారానికి ఐటీడీఏ అధికారుల ద్వారా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు, జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా కృష్ణ నాయక్, భూక్యా రమేష్ జాటోత్ కిషన్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, మల్లమ్మ, రాందాస్ పాల్గొన్నారు.



# ఖమ్మంలో అన్ని సీట్లు గెలుస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు జోస్యం చెప్పారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ముగించుకొని ఢిల్లీ నుంచి ఖమ్మం చేరుకున్న బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం రాత్రి ఖమ్మంలోని తన స్వగృహంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు,తో కలసి వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ తో ప్రత్యేకించి భేటీ అయి రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక సమాలోచనలు జరిపారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సీట్లు గెల్చుకునేందుకు అంతా పట్టుదల, దృఢదీక్ష తో పని చేయాలని ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు వారికి దిశా నిర్దేశం చేశారు. సునాయా సంగా వైరా సీటును కైవశం చేసుకునేందుకు సమైక్యంగా, చైతన్యవంతమైన భూమిక వహించాలని, అందరూ అన్నదమ్ముల్లా పార్టీ అభ్యర్థుల గెలుపునకు శ్రమించాలని ఈ సందర్భంగా ఎంపీ నామ వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ను, పార్టీ నేత, అభ్యర్థి మదన్ లాల్ ను కోరినట్లు సమాచారం. ప్రతి బూత్‌లో అత్యధిక మెజార్టీ సాధించాలని విశ్లేషించారు. అందులో భాగంగా నేతల సమన్వయ, సమైక్యత కోసం నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాలు వారీగా సమీక్షా సమావేశాలు కూడా నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం..మండలాల సమావేశాల్లో గ్రామాల వారీగా పూర్తిగా విశ్లేషించి మాట్లాడుకోవాలని నామ ఆదేశించారు. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు నేతలను కోరినట్లు సమాచారం.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# రోజంతా పంచుడే



వినాయక విగ్రహాలకు ఆర్థిక చేయూత
బీఆర్ఎస్ నేతలు రూ10వేలు.. కాంగ్రెస్ నేతలు రూ.5వేలు
భక్తి పేరుతో ఎన్నికల ప్రచారం
(కూసుమంచి-విజయంన్యూస్)

వినాయక విగ్రహాల వద్ద జరిగే అన్నదాన కార్యక్రమాలకు ప్రజలు, నాయకులు ఆర్థిక చేయూతనందించడం సర్వసాధారణ విషయమే.. కానీ వినాయక విగ్రహాల పేరుతో రాజకీయ ప్రచారం చేసుకోవడం ప్రస్తుతం రాజకీయ ట్రెండ్ గా మారిపోయింది.. అతి కొద్ది నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులు రాజకీయ ప్రచారాన్ని ప్రారంభించారు.. ఇంతలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కావడంతో శుభసూచకమని భావిస్తున్న రాజకీయ నాయకులు, అభ్యర్థులు, ఆశావాహులు వినాయక చవితి పూజల పేరుతో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.. ప్రతి గ్రామానికి వెళ్లి, చిన్న, పెద్ద విగ్రహాలంటూ తేడా లేకుండా ఒకే తరహాలో డబ్బులు పంచుతూ భక్తి భావం పేరుతో ముక్తిభావం పొందుతున్నారు..వినాయక చవితి వేడుకలను అసరాగా చేసుకుంటున్న ఎమ్మెల్యేలు, ఆశావాహులు వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి భక్తులను, ప్రజలను కలిసి పైసలు పంచుతున్నారు.. ప్రస్తుతం వినాయక విగ్రహాలకు చేయూత అని చెప్పుకుంటున్నప్పటికి రాజకీయ ఎన్నికలకు ఓట్ల బాణంగా చెప్పుకోవాల్సి వస్తుంది..



గ్రామాల్లో పర్యటిస్తున్న నేతలకు ఆయా పార్టీల నాయకులు భారీగా స్వాగతం పలకడం, టపాసులు కాల్చడం, మోటర్ సైకిల్ ర్యాలీలు నిర్వహించడం, రాజకీయ నినాదాలు చేయడం చూస్తుంటే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికల స్టంట్ ప్రారంభమైనట్లుగా కనిపిస్తోంది.. ఢీ అంటే ఢీ అన్నట్లుగా కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పార్టీల నాయకులు, ఆశావాహులు, అభ్యర్థులు పోటాపోటీగా వినాయక విగ్రహాల వద్ద పంపిణీ చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న తంతును చూసి ఇతర నియోజకవర్గాలకు చెందిన ఆశావాహులు, రాజకీయ నాయకులు ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.. ఇది రాజకీయ వినాశనానికి నాంధీ అంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**పంచుడే పంచుడు**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా ప్రారంభమైంది.. వినాయక చవితి సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి వినాయక విగ్రహాలకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ప్రతి విగ్రహానికి రూ.10వేల చొప్పున పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 1200 వినాయక విగ్రహాలకు ఒక్కొక్క విగ్రహానికి రూ.10వేల చొప్పున రూ.1.20కోట్ల డబ్బులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఆయన సతీమణి, ఆయన కుమార్తెలు ఇద్దరు ఒక్కొక్క మండలాన్ని వెంచుకుని ప్రతి గ్రామంలో తిరుగుతూ వినాయక మండపాల వద్దకు వెళ్లి పూజలు చేసి, రూ.10వేలను అందజేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ప్రతి విగ్రహానికి రూ.5016 లను అందిస్తున్నారు. వారు కూడా ప్రతి మండలానికి ఓ ఇంచార్జ్ ను నియమించగా, వారు ఆయా మండలాల్లోని గ్రామాల్లో తిరుగుతు ప్రతి విగ్రహ మండపం వద్దకు వెళ్లి పూజలు చేస్తున్నారు. ప్రతి విగ్రహానికి రూ.5016లను అందిస్తున్నారు. అలాగే పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఆశావాహి రాయల నాగేశ్వరరావు అన్నదానాల నిమిత్తం వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి పూజలు చేసి రూ.5016లను అందిస్తున్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలోని కొన్ని వినాయక విగ్రహాలకు రూ.3016 చొప్పున ఆర్థిక చేయూతనందించారు. యంగ్ లీడర్, నియోజకవర్గ కాంగ్రెస్ టిక్కెట్ ఆశావాహి రాంరెడ్డి చరణ్ రెడ్డి వినాయక విగ్రహాల వద్ద అన్నదానాలకు రూ.5016 చొప్పున వితరణ చేశారు. ఒక వైపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ తరుపున పంపిణీ చేస్తుండగా, మరో వైపు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి డబ్బులు ఇస్తుండటంతో గణేష్ భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారికి ఏడాది రూపాయ ఖర్చు తగలకుండా వినాయక పూజలు చేస్తున్నట్లు భక్తులు చెబుతున్నారు. అయితే ఎన్నికల సమయంలో వినాయక చవితి వేడుకలను ఆసరాగా చేసుకుని డబ్బులు పంపిణీ చేయడం, , ప్రతి ఇంటికి తిరగడం, ప్రతి మండపం వద్దకు తిరగడం ఓటర్లను అకట్టుకునే ప్రయత్నం చేయడం భక్తి పేరుతో ముక్తి కల్గి పనులు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్నికలు వస్తున్నాయని ప్రజలను అకట్టుకునేందుకు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తుంటే భవిష్యత్ రాజకీయం ప్రమాదంలోకి వెళ్తున్నట్లు, సామాన్యుడు, ప్రజలు పోటీ చేసే అవకాశం ఉండకుండా కార్పోరేట్ శక్తులు మాత్రమే పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణ సర్కార్‌లోనే 'పాలెం' సమగ్రాభివృద్ధి

**మరో అవకాశం ఇవ్వండి.. సమస్యల్లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతా**

**అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



తెలంగాణ సర్కార్‌లోనే రఘునాథపాలెం మండలం సమగ్రాభివృద్ధిని సాదించిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మరో అవకాశం ఇస్తే సమస్యల్లేని మండలాన్ని తయారు చేస్తానన్నారు. మంగళవారం శివాయిగూడెంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లను మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. గత పాలకుల హయాంలో గ్రామాల అభివృద్ధికి రూ.10 లక్షలు కూడా నిధులు వచ్చేవి కాదన్నారు. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామానికి రూ. కోట్ల నిధులు వెచ్చిస్తున్నారన్నారు. శివాయిగూడెం చిన్న గ్రామ పంచాయితీ ఐనప్పటికి నాలుగేళ్లలోనే రెండు కోట్ల పైచిలుకు పలు అభివృద్ధి పనుల నిమిత్తం కేటాయించినట్లు తెలియజేశారు. అంతేకాక పల్లెలను పట్టణాలకు ధీటుగా సౌకర్యాలను సమకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు. గతంలో గ్రామాల్లో కరెంటు ఎప్పుడు పోతుందో, పోతే మళ్లీ ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి అన్నారు. ఈ పరిస్థితి తెలంగాణ సర్కార్లో పునావృతం కాకూడదనే ఉద్దేశంతో అవసరమైన చోట సబ్ స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో కోతల్లేని విద్యుత్ను అందించడంతో పాటు మిరుమిట్లు గొలిపే కాంతిని అందించాలని గ్రామగ్రామాన హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంతేకాక పల్లెల్లో పారిశుధ్య సమస్య, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం, రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

**రూ. 2.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ.**

అత్యంత దుర్భరమైన పరిస్థితుల నుండి నేడు ఖమ్మం నగరం అభివృద్ధిలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నన్ను సాదుకుంటారో.. సంపుకుంటారో మీ చేతుల్లోనే ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రూ.2.66 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరం 6వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 1.76 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. 56వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ మున్సిపల్ సాధారణ నిధులు



రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జెడ్పీ సీఈవో వీవీ అప్పారావు, జెడ్పీటీసీ మాళోతు ప్రియాంక, పీఆర్ ఇఇ కేవీకే శ్రీనివాస్, తహసీల్దార్ థామస్ విల్సన్, ఎంపీడీవో రామకృష్ణ, శివాయిగూడెం సర్పంచ్ చెరుకూరి ప్రదీప్, పువ్వాడ నగర్ సర్పంచ్ కాంపాటి లలిత, మాజీ జెడ్పీటీసీ కుర్రా భాస్కర్, వైస్ ఎంపీపీ



గుత్తా రవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు లాల్సింగ్, నందా, కాంపాటి రవి, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ సంబంధించిన ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి

**అధికారులతో సమీక్ష సమావేశంలో సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):**

పంట రుణ మాఫీకి సంబంధించి ప్రక్రియ అంతా వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి, అధికారులతో పంట రుణ మాఫీపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం లక్ష రూపాయల పంట రుణమాఫీ క్రింద కుటుంబానికి లక్ష రూపాయల పంట రుణమాఫీ వర్తిస్తుందన్నారు. పంట రుణమాఫీ పొందిన రైతులకు పంట రుణాల రెన్యూవల్ చేయాలన్నారు. మొదటి విడతగా రూ. 25 వేల వరకు పంట రుణమాఫీకి గాను జిల్లాలో 20343 మంది రైతులకు రూ. 26.015 కోట్లు వారి వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. రెండో విడతగా రూ. 25 వేల నుండి రూ. 50 వేల వరకు ఉన్న పంట రుణమాఫీకి 22335 మంది రైతులకు రూ. 70.004 కోట్లు, మూడో విడత క్రింద లక్ష వరకు పంట రుణాలు ఉన్న 46415 మంది రైతుల ఖాతాల్లో రూ. 278.401 కోట్లు, మొత్తంగా 89093 మంది రైతులకు పంట రుణమాఫీ క్రింద రూ. 374.42 కోట్లు వారి వారి ఖాతాల్లో జమచేసినట్లు ఆయన అన్నారు. ఇందులో డిసిసిబి కి చెందిన



44 వేల ఖాతాలకు రూ. 130 కోట్లు జమ అయ్యాయని ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకర్ల నుండి జాబితా తీసుకొని పంట రుణాల రెన్యూవల్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. జమ అయిన ఖాతాలు రైతుల వారిగా జాబితా చేయాలన్నారు. ఏఇఓ క్లస్టర్ వారిగా, మండలాల వారిగా రోజువారి ప్రగతిని సమర్పించాలన్నారు. పంట రుణ మాఫీ అందని వారికి, ఏ కారణం చేత జరిగింది పరిశీలించి, వారి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మరణించిన రైతుల వివరాలు తీసుకొని, ఆయా తహశీల్దార్ల నుండి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పొంది, వారికి పంట రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ, పంట రుణమాఫీ విడుదల మొత్తం సెలవు దినాల్లోనూ పనిచేసి 4 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిసిసిబి సిఇఓ వీరబాబు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిసిఓ విజయ కుమారి, ఇంచార్జి డీఏఓ సరిత, బ్యాంకర్లు, ఏడీఏలు, ఏవోలు, సొసైటీ సిఇఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజలకు పొంగులేటి టీమ్ అర్థిక చేయూత

**నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించిన పొంగులేటి టీమ్**
**వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు... విరాళాలు అందజేత**



**(కూసుమంచి-విజయంన్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ హాఫీజుద్దీన్, నాయకులు పి.అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, బొల్లం సుధాకర్ రెడ్డి, బొల్లికొండ శ్రీనివాస్, గుండా దామోదర్ రెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, చిలకబత్తిని రామారావు, బెల్లంకొండ



కిరణ్, వడ్తియా సైదా నాయక్, సర్పంచ్ బానోతు శ్రీనివాస్ నాయక్, అంజిరెడ్డి, బారీ వీరభద్రం, అర్వపల్లి జనార్ధన్, భూపాల్ రెడ్డి, కందుల వెంకన్న, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలాయపాలెంలో పొంగులేటి ప్రసాద రెడ్డి పర్యటన**

తిరుమలాయపాలెం : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన



వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటి ప్రసాద రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, జెడ్పీటీసీ బెల్లం శ్రీను , మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించిన స్వర్ణకుమారి**

ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు మద్దినేని బేబి స్వర్ణకుమారి ముమ్మరంగా పర్యటించారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కోక్క విగ్రహానికి రూ. 5వేల చొప్పున కమిటీ బాధ్యులకు అందజేశారు. కమిటీ బాధ్యులు స్వర్ణకుమారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు హాజరైయ్యారు.



# పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులుండోద్దు

**జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎలక్టోరోల్ రోల్ అబ్జర్వర్ బాల మాయాదేవి**

**ఖమ్మం, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):**

ఖమ్మం జిల్లా ఎలక్టోరోల్ రోల్ అబ్జర్వర్, చీఫ్ రేషనింగ్ అధికారిణి, హైదరాబాద్ బి. బాల మాయాదేవి మంగళవారం జిల్లాలో పర్యటించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి కార్యాలయం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కొనిజర్ల మండలం తనికెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వైరా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల బూత్ లెవల్ అధికారులతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు చేపడుతున్న చర్యల గురించి అడిగారు. బూత్ లెవల్ అధికారికి ఎన్ని ఫారం-6, 7, 8లు వచ్చినవి, ఎన్ని తనిఖీలు చేసి వారి స్థాయిలో పరిష్కరించింది అడిగి తెలుసుకున్నారు. డెత్ ఓటర్లను ఎలా తొలగిస్తున్నది అడుగగా, పంచాయతీ కార్యదర్శుల నుండి మరణ ధ్రువీకరణ పత్రాలు పొంది, ధృవీకరించుకున్న తర్వాత తొలగింపుపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 18 నుండి 19 సంవత్సరాలు, 19 నుండి 21 సంవత్సరాలు, 30 సంవత్సరాలకు పైబడినవారు ఎన్ని దరఖాస్తులు వచ్చింది అడిగి తెలుసుకున్నారు. 30 సంవత్సరాలకు పైబడినవారు దరఖాస్తు చేసుకుంటే, జాబితాలో పెరు ఉన్నది లేనిది ఆన్లైన్లో తనిఖీ చేయాలని, మరొకచోట పేరు ఉంటే, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేయించాలని పరిశీలకులు తెలిపారు. కొత్త కోడళ్లు వచ్చిన చోట, వారి తల్లిదండ్రులు గ్రామాల్లో ఓటు ఉన్నది లేనిది తనిఖీ చేయాలని, అక్కడ లేకుంటే ఫారం-6, ఒకవేళ అక్కడ ఓటు ఉంటే, ఫారం-8 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని ఆమె అన్నారు. ఓటు హక్కు ఎంతో ఉన్నతమైనదని, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని ఎలక్టోరోల్ రోల్ పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, బిఎల్ఓలు తదితరులున్నారు.

## మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజుకి సన్మానం

**తల్లాడ సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):**



వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా మూడోసారి ధూపాటి భద్రరాజుకి మళ్ళీ పదవి రావడం పట్ల తల్లాడ పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్ ఆధ్వర్యంలో మంగళవారం సోసైటీ ఆఫీస్‌లో భద్రరాజుకి పూల మాల వేసి శాలువతో సన్మానించి, స్వీట్ తినిపించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు జివిఆర్ మాట్లాడుతూ తల్లాడ మండలానికి మూడో సారి వైస్ చైర్మన్ గా ధూపాటి.భద్రరాజుకి తల్లాడ మండలానికి ఒక వైస్ చైర్మన్ మరో రెండు డైరెక్టర్స్,గా జవ్వాజి సుబ్బారావు, నాయుడు శ్రీనివాసరావు కు వచ్చే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి పట్టణ కమిటి బిఆర్‌యస్ మండల కమిటి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చల్లా నాగులు,పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి,రైతు సమన్వయ సమితి పట్టణ అధ్యక్షుడు గుండ్ల నాగయ్య,సోసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వార్డు మెంబెర్ తేల్లూరి రఘు, యూవజన విభాగ యూత్ నాయకులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

## జిల్లా అధికారులకు సూచించిన ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి బి. బాల మాయాదేవి

**ఖమ్మం, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):**
జిల్లాలో ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని ఖమ్మం జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి హైదరాబాద్ బి. బాల మాయాదేవి అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి ఎస్ఎస్ఆర్ -2023కి సంబంధించి జిల్లాలో ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై ఈఆర్వోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పరిశీలకులు జిల్లాలో ఆయా దరఖాస్తుల పరిష్కారం ఏ విధంగా చేశారు, ప్రాపర్ గా చేశారా లేదా అన్న విషయాలపై పరిశీలన చేశారు. డెత్ కేసుల విషయంలో ఓటర్ జాబితాలో అన్ని అప్డేట్ చేయాలన్నారు. బిఎల్ఓలు ఆయా గ్రామాల్లో క్షేత్ర పరిధిలో పరిశీలించి, చనిపోయిన వారి వివరాలు, మరణ ధ్రువీకరణ, ఇతర వివరాలను సంబంధిత కుటుంబం నుండి గాని గ్రామ పంచాయితీ నుండి గాని సేకరించాలన్నారు. తొలగింపులకు సంబంధించి ప్రాపర్ గా జాగ్రత్తగా చేయాలన్నారు.



ఫారం -7కు సంబంధించి నోటీసులు ఇవ్వాలని, వెరిఫై చేసి ధృవీకరణ తీసుకోవాలన్నారు. తిరస్కరించిన వాటికి సరైన కారణాలను పేర్కొనాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్న ఆలోచనతో కాకుండా, సమస్యలను పరిష్కరించాలని ఆలోచన చేయాలన్నారు. బిఎల్ఓ స్థాయిలోనే తప్పులు జరగకుండా చూడాలన్నారు. మరణించిన ఓటర్లను జాబితా నుంచి తొలగించాల్సిన బాధ్యత ఏఈఆర్ఓ లదని, ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వారీగా ఫారం -6, 7, 8లకు సంబంధించి సూపర్ చెక్ దరఖాస్తులను ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు, జిల్లా కలెక్టర్ లు పరిశీలించారు. అనంతరం ఆమె ఫారం-6, 7, 8 సూపర్ చెక్ చేయాలని ఈఆర్ఓలకు సూచించారు. చనిపోయిన, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, మార్పులు చేర్పుల విషయంలో పలు సూచనలు ఇచ్చారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఫారం 6,7,8లకు సంబంధించి 78051 దరఖాస్తులు వచ్చినట్లు, 61650 దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులకు తెలిపారు. రెండు రోజుల లోగా అన్ని దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాల మేరకు దరఖాస్తుల సూపర్ చెక్ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 47 వేల ఎపిక్ కార్డులు జనరేట్ చేయగా, ఇప్పటి వరకు 28 వేల కార్డులు వచ్చినట్లు, వీటి పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

# వీరవనిత ఐలమ్మను మరవరాదు

## ఆమె సమాజానికి విలువైన ఉద్యమస్ఫూర్తిని మిగిల్చి వెళ్లారు
## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళ్లు అర్పించిన మంత్రి పువ్వాడ అజయ కుమార్







**ఖమ్మం, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) 128వ జయంతి సందర్భంగా రాష్ట రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద గల చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్న జయంతోత్సవం కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి మంత్రి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, నిజాం పాలనకు, విస్నూరు దేశ్‌ముఖ్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె అనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందని మంత్రి తెలిపారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ ఆనాటి దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల గుండెల్లో దడ పుట్టించాయన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టిన మహనీయురాలు ఐలమ్మ అని మంత్రి కీర్తించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. పోరాటాల ఫలితమే మహిళా బిల్లు అని, చాకలి ఐలమ్మ పేరుతో ఒక పథకం ప్రవేశపెట్టమని ప్రభుత్వాన్ని కోరుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఏఎంసి చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, అదనపు డిసిపి కెఆర్ కె. ప్రసాద్ రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సమైక్య రజక సంఘం సీనియర్ నాయకులు రేగళ్ల కొండలు, ఖమ్మం జిల్లా బి.సి. సీనియర్ నాయకులు డాక్టర్ పాపారావు, పగడాల నాగరాజు, సమైక్య రజక సంఘం జిల్లా నాయకులు తాంగేళ్లపల్లి శ్రీనివాస్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మ రాజేశ్వరరావు, బిసి ఫ్ర%శీ%ట్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, సమైక్య రజక సంఘం తెనాలి వీరబాబు, మన రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు ఉపేందర్, రజక సంఘం నాయకులు కణతల నరసింహారావు, బీసీ నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని ప్రారంభించిన సర్పంచ్ తూము శ్రీనివాసరావు

**తల్లాడ సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):**
తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ స్వామి దేవాలయం వద్ద వినాయక విగ్రహాన్ని నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత తొమ్మిది రోజులుగా వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ 9 రోజులు పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, సొసైటీ ఉపాధ్యక్షులు తూము వీరభద్రరావు, కళ్యాణపు పెద్ద సత్యం, కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, చెరుకూరి గోపాలరావు, తమ్మినేని పాపారావు, అత్తులూరి శ్రీనివాసరావు, కళ్యాణపు వెంకటయ్య, బలవంతం రవీంద్ర, వరికోల్లి నాగయ్య, మహిళా భక్తులు పాల్గొన్నారు.



## గార్లఒడ్డులో స్పోర్ట్స్ టి షర్టులు పంపిణీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):**
మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామ యువకులకు మంగళవారం స్పోర్ట్స్ టి షర్టులు పంపిణీ కార్యక్రమం జరిగింది. 50 మంది యువకులకు వీటిని ఏన్కూరు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్య లాలూ నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి నరేష్, కూరాకుల రమేష్, భూక్య ఆనందరావు, మానుకొండ శ్రీను, గుగులోతు భీమా తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు ఎండిఓ బదిలి

**ఏన్కూరు, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):**
ఏన్కూరు ఎండిఓ వేణుమాధవ్ బదిలి అయ్యారు. గత నెల 4వ తేదీన ఎండిఓగా బాధ్యతలు స్వీకరించిన వేణుమాధవ్ నెల 21 రోజులకే బదిలి అయ్యారు. ఖమ్మం డిఆర్డిఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా బదిలిపై వెళ్లారు. జిల్లా ఉన్నతాధికారులు నిర్దేశించిన ప్రకారం మండలంలో మొక్కలు నాటించడంలో, సంపద వనాలు ఏర్పాటు చేయించడంలో, పారిశుద్ధ్య కార్యక్రమ నిర్వహణలో వేణుమాధవ్ తగిన చర్యలు తీసుకున్నారు.



# నేటి నుంచి వినాయక నిమజ్జనం

(మొదటిపేజీ తరువాయి..)

అందుకే కొందరు బుధవారం నిమజ్జనం చేస్తే, మరి కొంత మంది 11వ రోజు నిమజ్జనం చేసే అవకాశం ఉంది. మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ కేంద్రాల్లో, భద్రాచలం, పర్ణశాల గోదావరి పరిశర ప్రాంతాల్లో గోదావరిలో, మున్నేరు, ఆకేరు, తాళీపేరుతో పాటు ఆయా చెరువుల్లో గ్రామాల్లో ఉన్న చెరువుల్లో, వాగుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఖమ్మం మున్నేరులో భారీగా వినాయక నిమజ్జనం కార్యక్రమం జరగనుంది.. అందుకు గాను ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో భారీగా పోలీస్ బందోబస్తును నిర్వహిస్తున్నారు.ఖమ్మం మున్నేరు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆధ్వర్యంలో అన్ని శాఖలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, కాల్వఒడ్డు, నాయుడుపేట, ప్రకాశ్ నగర్ లలోని నిమజ్జన పాయింట్ల వద్ద ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిమజ్జన పాయింట్ల వద్ద పూర్తి రక్షణచర్యలు తీసుకోవాలని అన్నారు. లైటింగ్, క్రేన్లు, రిలీజింగ్ క్లా%శీ%ప్ లు, బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద పోలీస్, మునిసిపల్, ఈతగాళ్లతో పాటు వాలంటర్ల ఏర్పాట్లు చేయాలన్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. నిమజ్జనం సజావుగా జరగడంతోపాటు, నిమజ్జనం తర్వాత విగ్రహాలతో సమస్యలు తలెత్తకుండా తగుచర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. శోభాయాత్ర, నిమజ్జనం లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు.

### నేడు ఖమ్మంలో శోభయాత్ర

ఖమ్మం నగరంలోని గాంధీచౌక్‌లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేయగా, ఆ విగ్రహాలను బుధవారం భక్తులు శోభయాత్ర నిర్వహించనున్నారు. అందుకు గాను ఉదయం 10.30గంటల నుంచి శోభయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు ఖమ్మం నగరంలోని మట్టి వినాయక విగ్రహం వద్ద రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామదు, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ విష్ణు వారియర్, నగర కమీషనర్ సురబీ, మేయర్, సుడా చైర్మన్ లు వినాయక విగ్రహా నిమజ్జన శోభయాత్రను జెండా ఊపి ప్రారంభించనున్నారు. ముందుగా మంత్రి పువ్వాడ మట్టి విగ్రహం వద్ద పూజలు చేయనున్నారు. అనంతరం శోభయాత్రను ప్రారంభించి, ఆ తరువాత మున్నేరు వద్ద నిమజ్జనాన్ని పరిశీలించనున్నారు. అధికారులకు పలు సూచనలు చేయనున్నారు. శోభాయాత్రను నగరంలోని చర్చి కాంపౌండ్, వెంకటగిరి వంతెన మీదగా, ప్రకాష్ నగర్, కాల్వొడ్డు, వైపును సాగేలా రూట్ మ్యాఫ్ ఖరారు చేశారు.

### కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ

వినాయకుడి నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం పరిశీలించిన ఆయన బందోబస్తు సమీక్షించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ కు సీసీ కెమోరాలను అనుసధానం చేసి నిమజ్జనం, శోభయాత్రలను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఖమ్మంతో పాటు వైరా, సత్తుపల్లి, ఖమ్మం రూరల్ పరిధిలోని జరిగే నిమజ్జనాన్ని కూడా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఖమ్మం నగరంలోని మున్నేరుకు ఇరువైపుల భారీ బందోబస్తు నిర్వహిస్తున్నామని, ప్రణాళిక బద్దంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలందరు, భక్తులందరు పోలీసులకు సహాకరించాలని కోరారు. అలాగే గణేష్ శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తును నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ముగ్గురు అడిషనల్ డీసీపీలు, ఐదుగురు ఏసీపీలు, 20మంది సీఐలు, 35 మంది ఎస్సైలు, 55 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టెబుళ్లు, 250 మంది పోలీస్ కానిస్టెబుళ్లు, 60 మంది హెూంగార్డులు తో పాటు సెక్టార్ ఏఆర్ ఫోర్స్, ఎన్సీసీ కేడెట్లను నియమించినట్లు తెలిపారు. మున్నేరు వద్ద, చెరువుల వద్ద నిమజ్జన కేంద్రాల వద్ద గజఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు సీపీ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు.

### మూడు చోట్ల నిమజ్జనం

ఖమ్మం నగరంలోని రెండు చోట్ల నిమజ్జనంకు ఏర్పాట్లు చేశారు. మున్నేరు పక్కనే కాల్వొడ్డులోని హిందు వైకుంఠదామాం పక్కన రెండు వైపుల, అలాగే ఖమ్మం రూరల్ మండలంలోని జలగం నగర్ వద్ద మున్నేరు వైపున నిమజ్జనం ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ప్రకాష్ నగర్ నిమజ్జనం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కాల్వొడ్డు వైకుంఠదామం వద్ద 10 క్రేన్లతో, జలగం నగర్ వద్ద 3 క్రేన్లతో, ప్రకాష్ నగర్ వద్ద మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నారు.

### భారీగా ఏర్పాట్లు

జిల్లా వ్యాప్తంగా బుధవారం నిమజ్జనం కార్యక్రమం ప్రారంభమవుతుడటంతో పోలీసులు, అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన కేంద్రాల్లో భారీకేట్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పట్టిష్ట బందోబస్తును నిర్వహించడం తో పాటు భారీ సంఖ్యలో ఫ్లడ్ లైట్లు, తెప్పలు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 100 మంది గజఈతగాళ్లను మూడు సిప్ట్ లుగా పనిచేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఖమ్మాన్ని వదిలి పెట్టేది లేదు

(మొదటిపేజీ తరువాయి..)

కచ్చితంగా వచ్చిన ప్రతిసారి కనీసం ఒక 1000 కోట్ల రూపాయలు అభివృద్ధికి ప్రారంభోత్సవాలు శంకుస్థాపన జరుగుతాయని అన్నారు. ఈనెల 30న మంత్రి కేటీఆర్ ఖమ్మం పర్యటన ఉందని తెలిపారు. మళ్లీ మన బీఆర్ఎస్ ప్రభుత్వంమే వస్తుందని, మళ్ళీ కేటీఆర్ ఖమ్మం వస్తూనే ఉంటాడు, నేను ఇక్కడే ఉంటానని, ఈ ఖమ్మాని వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. అభివృద్ధిని కూడా చివరిదాకా తీసుకపోతానని అన్నారు. రేపు వచ్చేటప్పుడు కూడా దాదాపు 1300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపకులు ఖమ్మం నగరంలో చేయడానికి మన కేటి రామారావు వస్తున్నారని ప్రకటించారు. కవిరాజు నగర్ ఎదురుగా ఐటీ హబ్ వచ్చిందని, ఇక్కడ ఆ రోజున ఒక పాతబడిన కాడ బిల్లింగ్ ఉండేదని, కేటీఆర్ కి ఐటీ హబ్ ఈ సెంటర్లో ఇక్కడ పెడితే బాగుంటుంది ఇక్కడ రావటం వల్ల ఒక ఐకానిక్ బిల్డింగ్ వస్తాది మనకు డెవలప్మెంట్ సూటిగా కనపడుతుందని నా ఆలోచనను చేపానని అన్నారు. కానీ మహానుభావులు ఆరోజు సరే ఈరోజు మాతో లేరు కానీ ఆ రోజు ఈఐటీ హబ్ ఇక్కడ రాకూడదని ఎట్లనైనా సరే బయటికి తీసుకుపోవాలని, లేకపోతే ఆపాలని చెప్పి విశ్వప్రయత్నం చేశారని మాజీ మంత్రిపై ఆరోపణలు చేశారు. మీ ఎదురుగా కనపడే సర్దార్ పటేల్ స్టేడియం ఒకప్పుడు మా నాన్నపువ్వాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంకురార్పణ జరిగిందని, ఇవాళ నాకు దానిని మరింత అభివృద్ధి చేసే అవకాశం దక్కిందన్నారు. ఇక్కడ ఉన్న క్రీడా సౌకర్యాలు చూసి చాలా మంది ఆశ్చర్యపోతావున్నారని అన్నారు. అన్ని విషయాల్లో అన్ని రంగాల్లో కూడా ఖమ్మం అభివృద్ధి లో ఒక ఐకానిక్ గా తయారు చేశామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రిగా నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేటీఆర్ దగ్గరికి వెళ్లి శుభాకాంక్షలు తీసుకున్న సందర్భంగా వట్టి చేత్తో ఎల్లోద్దని చెప్పి 100 కోట్ల రూపాయలు నిధుల్ని మళ్ళీ ఖమ్మం కార్పొరేషన్ కు ఇచ్చారని, ఆయన రుణం తీర్చలేనిదన్నారు. ఖమ్మం నగరంలో ఇంకా మట్టి రోడ్డు అనేది కనపడదు, మట్టి రోడ్డు గాని కాలువలు లేని ప్రాంతం కానీ కనబడకుండా చేస్తామని, దానితో పాటుగా ఇప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తామని అన్నారు. నిత్యజీవనంలో ఎప్పుడో ఒకసారైనా బస్టాండ్ కు వెళుతాం.. గతంలో ఈ రెండు సంవత్సరాలలో మీ మధ్యలో బస్టాండ్ ఎట్లుంది అంత ముందు బస్టాండ్ ఎట్లుండే ఒకసారి మీరు ఆలోచించాలని ప్రజలను కోరారు. పేదవాళ్ళు నివసించే ప్రాంతాలు కూడా ఇప్పుడు అద్భుతంగా తయారు చేశారని, ఒక గొప్ప వాళ్ళు లేక మధ్యతరగతి ఫ్యామిలీస్ నివసించే ప్రాంతాలను కాదు పేదల నివసించే ప్రాంతాలను కూడా ఆత్మగౌరవంతో జీవించే విధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాలను దాదాపుగా ఈ నగరంలో ఐదు వేల మందికి ఇచ్చామని, పేదవాళ్ళు నివసించే ప్రభుత్వ స్థలాన్ని వారు ఎక్కడ ఉంటే అక్కడ జీవో 58, 59 క్రింద రెగ్యులర్స్ చేశామన్నారు. 3000 మందికి ఇప్పుడు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు ఇస్తున్నామని, ఇంకో 1000 మందికి కూడా ఇస్తామని అన్నారు. నేను ఇక్కడ పుట్టిన ఇక్కడే పెరిగిన ఇక్కడే చదువుకున్న ఈ ఊరు గురించి నాకు తెలిసినంతగా ఎవరికి తెలియకపోవచ్చు మా నాన్నకూడా ప్రాతినిధ్యం వహించారు. ఇక్కడ ప్రజలతోని అవినాభావ సంబంధం నాకు ఉందని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. ఈరోజు



పెద్దలు మిత్రులు వచ్చారు. చాలా ఎమోషనల్ గా మాట్లాడారు. నాకు ఈ ఖమ్మం కు ఒక రిలేషన్షిప్ ఉంది. కాబట్టి నాకు నా మీద ఎక్కువ బాధ్యత ఉందనే ఉద్దేశంతోనే నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసి ఇన్ని వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ఇంకో పక్కన అవినీతి రహితంగా పరిపాలన అందిస్తున్నాము. ఇవాళ మా మేయర్ గాని లేదా మా పాలకవర్గంగాని ఎక్కడ ఎవరి దగ్గర ఏమీ ఆశించకుండా నిజాయితీగా పనిచేస్తున్నారని, వారిని అభినందిస్తున్నామని తెలిపారు. మీలో ఉన్న ఎక్కువ మంది కోరుకునేంది ఏందంటే ఒక క్లీన్ పరిపాలన కావాలి ఒక గవర్నమెంట్ కావాలి మంచిగా అభివృద్ధి దూసుకుపోయేటట్లు ఉండాలి అది నేను తప్పకుండా ఆ రకంగా ప్రయాణం చేస్తా.. రాబోయే రోజుల్లో కూడా అట్లనే ఉంటాం అట్లనే ఖమ్మాని ముందుకు తీసుకుపోతామన్నారు. ఖమ్మం ని ఒక మిలియన్ సిటీగా తయారు చేయాలి మిలియం సిటీ అంటే మిలియన్ పాపులేషన్ 10 లక్షలు పాపులేషన్ అయితది ఇప్పటికే నాలుగు లక్షలు దాటిపోయింది. రాబోయే రోజుల్లో నేను దాన్ని దృష్టిలో పెట్టుకొని దీన్ని ఒక కాంప్రహెన్సీగా అన్ని వైపులా డెవలప్మెంట్ చేస్తున్నామన్నారు. ఖమ్మంలో ఒక ప్రణాళిక బద్ధంగా తెచ్చిన నిధులు ఖర్చు పెడతున్నామని, మీరు ఊహించిన విధంగా రాబోయే ఐదు సంవత్సరాలు కూడా ఇంతకన్నా డబుల్ అభివృద్ధిని చేస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు హాజరైయ్యారు.